జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 16-09-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 784 పేజీలు: 4 వెల : రూ.7

# స్థానిక పోరుకు.. సిద్ధం



* వైసీపీ శ్రేణులు సమన్వయంతో ముందుకుసాగాలి
* విజయమే లక్ష్యం కావాలి
* కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి
* కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్న వారి పేర్లు నమోదు చేయండి
* జిల్లాలో డిజిటల్ బుక్ కమిటీ ఏర్పాటు చేశాం
* కార్యకర్తలకు అండగా ఉంటాం
* పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి ప్రసాదరావు
* టెక్కలిలో వైసీపీ టెక్కలి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

టెక్కలి/సంతబొమ్మాళి, సెప్టెంబర్15 (వార్త): స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యం.. నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలి.. అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. మంగళవారం టెక్కలిలోని ఆదిత్య కళ్యాణ మండపంలో టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుతో కలిసి ఆయన మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులను ఇప్పటి నుంచే సమాయత్తం చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, గ్రామాలు, వార్డుల స్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్న కూటమి నాయకులు, అధికారుల వివరాలను నమోదు చేసేందుకు జిల్లాలో డిజిటల్ బుక్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. గ్రామ, వార్డు నాయకుల ఆధ్వర్యంలో 'ఇంటింటికీ ప్రచారం' కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో జగనన్న అందించిన సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు వివరించాలని







సూచించారు. అదే సమయంలో కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రచార పుస్తకాలను ప్రజలకు పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశీలకుడు కుంబా రవిబాబు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, ఆమదాలవలస సమన్వయకర్త చింతాడ రవికుమార్, వివిధ నియోజకవర్గాల పరిశీలకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో గణనాథునికి పూజలు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 15 (వార్త): గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వినాయక ఆలయాలు, మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో విశేష పూజలు, కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద ఉదయం పూజలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు చేస్తున్నారు. అలాగే భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేస్తున్నారు. వాడవాడలు ఆధ్యాత్మికత వాతావరణం నెలకొంది. జై భోలో గణేష్ మహరాజ్ నినాదాలతో మార్మోగుతున్నాయి. మండపాల వద్ద వినాయక ప్రతిమలు ఆకర్షణీయంగా వివిధ ఆకృతులలో ఏర్పాటు చేశారు. కొత్తరోడ్డులోని వేంకటేశ్వర కాలనీలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నిత్యం స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. నిర్వాహకులు మూల రాము, సనపల రుషి, రవికుమార్ పాణిగ్రాహి, సురేష్ పండా, ననపల రాము, చింతాడ అప్పలనాయుడు, పైడి గోవింద, సనపల రాజు, రామకృష్ణ, సాయిరాం, సనపల రాజశేఖర్, శ్రీనివాసరావు, అప్పలనాయుడు, తాండ్ర వెంకటరావుతో పాటు కాలనీవాసులు పెద్ద ఎత్తున పూజల్లో పాల్గొన్నారు. అలాగే కొత్తరోడ్డులోని గణనాథుని ఆలయంలోనూ విశేష పూజలు నిర్వహిస్తున్నారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు మ్యాచ్ ఫిక్సింగ్!

జిల్లాలో ఆ మున్సిపాలిటీలో చైర్మన్ గిరి కోసం మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందా? గజం ముద్ద సాక్షిగా చేసుకున్న ఒప్పందం ఏమిటి? తెలుగుదేశం నాయకులతో చెట్టాపట్టాలు వేస్తున్న ఆ దంపతులు ఎవరు? కుంభమేళాకి, తిరుపతికి వెళ్లిన టీడీపీ నాయకులతోనేనా? పిక్నిక్‌లు, రిసార్ట్‌లు, రేవ్ పార్టీలు, జల్సాలు గెలుపు కోసమేనా? స్నేహం వేరు రాజకీయం వేరు అని కలరింగ్‌తో తప్పించుకుంటున్నారా? పట్టణ టిడిపి అధ్యక్షుడు కారులోనే బహిరంగంగా తిరుగుతున్నారా? వైస్సార్సీపీ నాయకులతో తిరగొద్దని సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి చెప్పిన వినరా? టిడిపి నేతలకి దూరంగా ఉండాలని జగన్ మోహన్ రెడ్డి హుకుం జారీ చేసిన పెడ చెవిన పెట్టారా? జిల్లాలో ఏ మున్సిపాలిటీలో ఇటువంటి తతంగం నడుస్తుంది, ఎక్కడ ఇటువంటి రాజకీయం నడుస్తుంది, పదవి కోసం పాకులాడుతున్న ఆ నాయకులు ఎవరు? దీనిపై సమగ్ర కథనాలతో మున్సిపల్ ఎన్నికలు వరకు రోజుకో శీర్షికతో 'జాతీయ వార్త'లో మీ ముందుకు.. త్వరలో..

## డీఎస్సీపై బహిరంగ చర్చకు.. సిద్ధమా?



* లేకుంటే అసత్య ప్రచారం మానుకోండి
* ధర్మాన సోదరులకు రాజకీయాలు చేసే నైతిక హక్కు లేదు
* ఆమదాలవలస ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ ధ్వజం

శ్రీకాకుళం, సెప్టెంబర్15 (వార్త): డీఎస్సీపై చర్చించేందుకు వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలని ఆమదాలవలస ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ సవాల్ విసిరారు. ఒకవేళ రాకుంటే అసత్య ప్రచారం మానుకోవాలని హితవుపలికారు. ఈమేరకు మంగళవారం శ్రీకాకుళంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టెట్‌పరీక్ష రాయకుండా ఉద్యోగం ఇచ్చినట్టు దమ్ముంటే నిరూపించాలన్నారు. జగన్ పదో తరగతి నుంచి డిగ్రీ వరకు ఎక్కడ చదివాడో తెలియదని, జగన్ చదివిన డిగ్రీ సర్టిఫికెట్ భూతద్దంలో వెతికినా కనిపించదన్నారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై జగన్ బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం చేసిన పనులకు వైసీపీ నాయకులు శిలాఫలకాలు వేసి, వాటికి కొబ్బరికాయలు కొడితే అపర భగీరథులు అయిపోతారా అని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రులు, ధర్మాన సోదరులకు జిల్లాలో రాజకీయాలు చేసే నైతిక హక్కు లేదన్నారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు మొదలవలస రమేష్, ఏపీ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాల డైరెక్టర్ పీఎంజే బాబు, కనీస వేతనాల సలహాల కమిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ విబూది సూరిబాబు, పీఏసీఎస్ చైర్మన్ సుధాకర్, చిట్టిమోహన్ పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో పల్లెనిద్ర



* నేర నియంత్రణలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి
* విజిబుల్ పోలీసింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు మరింత పెంచాలి
* ప్రాపర్టీ, గ్రేవ్ కేసుల దర్యాప్తుపై ప్రత్యేక దృష్టి సారించాలి
* ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి
* జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారీ సమీక్షా సమావేశం

శ్రీకాకుళం, సెప్టెంబర్ 15 (వార్త): జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత చేరువగా పోలీసింగ్ అందించేందుకు ప్రతి గ్రామంలో పోలీసు అధికారులు 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఆదేశించారు. మంగళవారం శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లావ్యాప్తంగా నమోదైన కేసుల పురోగతి, పెండింగ్ కేసుల దర్యాప్తు, ఛార్జ్‌షీట్ల స్థితి, నేర నియంత్రణ చర్యలు, పల్లె నిద్ర కార్యక్రమం, శాంతిభద్రతల పరిస్థితిపై ఎస్పీ సమగ్రంగా సమీక్షించారు. మహిళలు, చిన్నారులపై నేరాలు, గ్రేవ్ కేసులు, పోక్సో, కేసులు, ఆస్తి నేరాలు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా, నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలు తదితర ప్రాధాన్యత కలిగిన కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి గొడవలు, అల్లర్లు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను మరింత పెంచాలని, ప్రజలకు పోలీసుల ఉనికి స్పష్టంగా కనిపించేలా విధులు నిర్వహించాలని సూచించారు.నేర నియంత్రణలో భాగంగా అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచాలని ఎస్పీ ఆదేశించారు. ఓపెన్ డ్రింకింగ్, గంజాయి సేవనం, అక్రమ కార్యకలాపాలపై నిఘా ఉంచడంతో పాటు డ్రంకన్ డ్రైవ్‌ను కట్టడి చేసి రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్థులు, రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి, వారి కదలికలు ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని తెలిపారు. అనవసరంగా ఘర్షణలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన చోట బైండోవర్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో నిర్వహించే పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలను తెలుసుకుని, శాంతిభద్రతలు, మహిళలు-చిన్నారుల భద్రత, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, ట్రాఫిక్ నియమాలు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# గెడ్డ కష్టాలను దాటించిన వంతెన

**- రూ.5.65 కోట్లతో ఒంకులూరు**

**రాకాసిగెడ్డపై నిర్మాణం పూర్తి**

**-నాడు కాలినడక వంతెన..**

**నేడు వాహనాల రాకపోకలకు భారీ వారధి**

**-శివాజీ వేసిన తొలి అడుగుకు..**

**శిరీష కొనసాగించినన అభివృద్ధి బాట**

**-ప్రారంభానికి సిద్ధమైన వంతెన**



**పలాస, సెప్టెంబరు 15(వార్త):** దశాబ్దాలుగా ఉద్ధాన ప్రాంత ప్రజలను వెంటాడుతున్న రవాణా కష్టాలకు ఇక తెరపడనుంది. వర్షాకాలంలో రాకాసిగెడ్డ ఉధృతితో రాకపోకలు స్తంభించే పరిస్థితికి శాశ్వత పరిష్కారం లభించనుంది. వజ్రపుకొత్తూరు మండలం ఒంకులూరు వద్ద రాకాసిగెడ్డపై రూ.5.65 కోట్ల ప్రభుత్వ నిధులతో నిర్మించిన భారీ వంతెన పనులు పూర్తయ్యాయి. ప్రారంభానికి సిద్ధమైన ఈ వారధి అందుబాటులోకి వస్తే మెట్టూరు--ఒంకులూరు మీదుగా అనకాపల్లి, బాహడపల్లి, బిడిమి, భేతాళపురం తదితర గ్రామాలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి.

### నాడు కాలినడకకు ఏర్పాటుచేసి..వంతెనతో ఊరట

రాకాసిగెడ్డ ఉధృతి పెరిగిన ప్రతిసారీ ఈ ప్రాంత ప్రజల రాకపోకలు నిలిచిపోయేవి. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడం.. రైతులు పొలాలకు చేరుకోవడం.. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రులకు తరలించడం కష్టసాధ్యంగా మారేది. ఈ సమస్యను గుర్తించిన అప్పటి ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ చొరవతో రూ.50 లక్షల వ్యయంతో కాలినడక వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టారు. దీంతో కొంతకాలం ప్రజలకు ఊరట లభించింది. పెరిగిన అవసరాలకు.. భారీ వారధిగా కాలక్రమేణా గ్రామాల జనాభా, వాహనాల రాకపోకలు పెరగడంతో కాలినడక వంతెన సరిపోని పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ ఉత్పత్తులు, నిత్యావసర సరుకుల రవాణాతో పాటు ద్విచక్ర, నాలుగు చక్ర వాహనాల రాకపోకలకు అనువైన శాశ్వత వంతెన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రత్యేక చొరవ తీసుకుని రాకాసిగెడ్డపై రూ.5.65 కోట్లతో భారీ వంతెన నిర్మాణానికి కృషి చేశారు. ప్రస్తుతం నిర్మాణం పూర్తవడంతో ప్రారంభానికి సిద్ధమైంది.

### వర్షాకాల కష్టాలకు చెక్

రాకాసిగెడ్డ పొంగిపొర్లిన ప్రతిసారీ గ్రామాల మధ్య రాకపోకలు తెగిపోయే పరిస్థితి ఇక గతం కానుంది. ముఖ్యంగా అత్యవసర వైద్యం అవసరమైన వారు, గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు ఎదుర్కొనే ఇబ్బందులు తగ్గనున్నాయి. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సమీప మార్కెట్లకు తరలించేందుకు కూడా ఈ వంతెన కీలకంగా మారనుంది.

### గ్రామాలకు కీలక అనుసంధానంగా

ఒంకులూరు వంతెన ఉద్ధాన ప్రాంతంలోని పలు గ్రామాలకు ప్రధాన రవాణా అనుసంధానంగా మారనుంది. గ్రామాల నుంచి ప్రధాన రహదారులకు చేరుకోవడం సులభతరం కావడంతో విద్య, వైద్యం, వ్యవసాయం, వ్యాపార రంగాలకు ప్రయోజనం చేకూరనుంది. విద్యార్థులు విద్యాసంస్థలకు, రోగులు ఆసుపత్రులకు, రైతులు మార్కెట్లకు, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు చేరుకోవడంలో సమయం ఆదా కానుంది. స్థానిక వ్యాపార కార్యకలాపాలు కూడా ఊపందుకునే అవకాశం ఉంది. తండ్రి బాటలో.. తనయ అడుగులు వేసి రాకాసిగెడ్డపై తొలుత కాలినడక వంతెన ఏర్పాటుకు అప్పటి ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ కృషి చేయగా.. అదే ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అనువైన భారీ వంతెన నిర్మాణానికి ఆయన తనయ, ప్రస్తుత పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కృషి చేయడంతో ఎమ్మెల్యేకు మైలేజ్ తీసుకురాడంలో స్థానికులు అంటున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనలో తండ్రి వేసిన అడుగును తనయ కొనసాగించారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. 'గెడ్డ'పై గెలిచిన అభివృద్ధికి సాక్షిగా నిలిచిన ఒకప్పుడు వర్షాకాలంలో ప్రజలకు కష్టాలు తెచ్చిన రాకాసిగెడ్డ.. ఇప్పుడు అదే ప్రజల అభివృద్ధికి వారధిగా మారుతోంది. ఏళ్ల తరబడి రవాణా ఇబ్బందులతో సతమతమైన గ్రామాలకు ఈ వంతెన కొత్త మార్గాన్ని చూపనుంది. వంతెన అందుబాటులోకి వస్తే గ్రామాల మధ్య అనుసంధానం బలోపేతం కావడంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయం, వ్యాపార రంగాలకు మరింత ఊతం లభించనుంది. దీంతో వంతెన నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే గౌతు శిరీష, మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీకి స్థానికులు కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు



**మెళియాపుట్టి, సెప్టెంబరు 15 (వార్త):** మెళియాపుట్టిలోని నలంద పబ్లిక్ స్కూల్లో ప్రభుత్వ ఆరోగ్యశాఖ వారి ద్వారా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ జె.జె.ఎస్.ప్రతాప్ తెలిపారు. ఆప్తాలమిస్ట్ బిజెఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం నాడు స్థానిక పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా వీరిలో నలుగురు విద్యార్థులకు కళ్లద్దాలు అవసరమైందని గుర్తించారని, వారిని ప్రభుత్వం వారు కళ్లద్దాలు తొందర్లో అందిస్తారని ఆప్తాలమిస్ట్ ప్రసాద్ చెప్పారని ప్రిన్సిపల్ ప్రతాప్ తెలియజేశారు. కార్యక్రమంలో సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆశలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోక్షగుండం దేశానికే గర్వకారణం



**మెళియాపుట్టి, సెప్టెంబరు 15 (వార్త):** భారతదేశ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేశాల చిన్న బృహత్తర ఇంజనీరింగ్ విధానాలతొ సేవా కార్యక్రమాలను అందించిన గొప్ప వ్యక్తి భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ అనపాన రాజశేఖరరెడ్డి అన్నారు. జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా భారతరత్న, ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా వేడుకను మెళియాపుట్టి మండల కేంద్రంలో నిర్వహించారు. మెలియాపుట్టి హౌసింగ్ ఏఈ పనిచేస్తున్న కింజరాపు గణేష్ ని జిల్లా టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ అనపాన రాజశేఖర్ రెడ్డి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని, మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఇంజనీర్ల సేవలను గుర్తించి, వారిని గౌరవించుకోవడం మనందరి బాధ్యతన్నారు.

## బదిలీపై వెళ్లిన సీసీ రమేష్‌కు సత్కారం



**మందస, సెప్టెంబరు 15(వార్త):** మందస మండల వెలుగు కార్యాలయం పరిధిలో సిరిపురం క్లస్టర్ కోఆర్డినేటర్ గా సేవలు అందించి, టెక్కలి హెడ్ క్వార్టర్ కు వెలుగు సి.సి.గా బదిలీపై వెళ్లిన కొబగాపు రమేష్ కు మందసలో సిరిపురం క్లస్టర్ కు అందించిన ఉత్తమ సేవలకు చక్కని సత్కారం లభించింది. అతని స్థానానికి బొగాబంద సి.సి. దుర్గారావుకు పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు అప్పగించడమైందని ఏపీఎం పైడి కూర్మారావు చెప్పారు. వెలుగు కార్యాలయంలో ఎ.పి.ఎం. పైడి కూర్మారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి హాజరైన సిబ్బంది తక్కువ కాలంలో కూడా సిరిపురం క్లస్టర్ కు ఆయన అందించిన సేవలను కొనియాడుతూ బదిలీపై వెళ్లిన రమేష్ కు దుశ్శాలువతో సత్కరించి మెమంటో అందజేశారు. కొత్త స్థానం లో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని తోటి సిబ్బంది కోరారు. కార్యక్రమంలో సిరిపురం క్లస్టర్ సిబ్బందితో పాటు అకౌంటెంట్స్ కళ్యాణి, భాగ్యలక్ష్మి, బహడపల్లి మాధవరావు, రట్టీ గుణమ్మ, క్లస్టర్ కోఆర్డినేటర్లు మంగమ్మ, ముఖలింగం తదితరులు పాల్గొన్నారు.

## కంచమ్మ తల్లికి నల్లపూసలహారం




**కంచిలి, సెప్టెంబరు 15(వార్త):** ప్రజలకు కొంగుబంగారమై కంచిలిలో కొలువైన శ్రీ కంచమ్మ తల్లి భక్తుల పాలిట ఆరాధ్య దైవం. అమ్మవారికి అనేకమంది భక్తులు వివిధ సందర్భాల్లో ఇచ్చిన కొద్దికొద్ది బంగారం ఇతరత్రా వస్తువులతో ఆలయ అభివృద్ధి కమిటీ తాజాగా నల్లపూసలహారాన్ని తయారు చేయించారు. దీన్ని మంగళవారం అమ్మవారికి అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కానుక సమర్పించిన భక్తులను కమిటీ సభ్యులు అభినందించారు.

## ఓపెన్ యూనివర్సిటీ గడువు పెంపు

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 15 (వార్త):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇచ్ఛాపురం 'లెర్నర్ సపోర్ట్ సెంటర్ - 083'లో వివిధ కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు సమర్పించే గడువును అక్టోబర్ 13 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ కృష్ణ తెలియజేశారు.

## అన్నా కాంటీన్‌ను పరిశీలించిన జిల్లా బృందం

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 15 (వార్త):** ఇచ్ఛాపురం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న అన్న క్యాంటీన్‌ను శ్రీకాకుళం నుంచి వచ్చిన డిఆర్‌పి సునిత, హెచ్‌ఆర్‌డి పావని, కంచిలి క్యాంటీన్ ఇన్‌చార్జి మహేష్‌కుమార్ పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ రమేష్, మెప్మా సిబ్బంది.. క్యాంటీన్ సిబ్బందికి శుభ్రత, ప్రజలతో మర్యాద పూర్వకంగా నడుచుకుని ప్రేమగా వ్యవహరించి, మర్యాదగా భోజనం వడ్డించమని ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్న క్యాంటీన్ చైర్మన్ మరియు మాజీ కౌన్సిలర్ ఆశి.లీలారాణి. జన్నెల సంతోష్ యాదవ్ లు పాల్గొన్నారు.



## రైతులు మెళకువలు పాటించి సాగు చేయాలి



**మెళియాపుట్టి, సెప్టెంబరు 15 (వార్త):** ప్రస్తుత పరిస్థితులలో రైతులు మెలకువలు పాటించి సాగు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వ్యవసాయధికారి ఎస్.దానకర్ణుడు అన్నారు. మండలంలో నడసంద్ర, కోసమల గ్రామలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా క్షేత్ర పరిశీలన చేసి ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు పాటించవలసిన జాగ్రత్తలతో పాటు సూచనలు, సలహాలు అందించారు. రైతులు విధిగా పొటాష్ ఎరువును వరి పంటకు వాడాలని, పొటాష్ వాడటం వలన మొక్కలలో రోగ నిరోధక శక్తి పెరిగి అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉందని, పంటల భీమా చేసుకున్న ప్రతి రైతు కూడా పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని అలాగే పంట నమోదు చేసుకున్న తదుపరి రైతు తప్పనిసరిగా ఈ కేవైసీ ధ్రువీకరణ చేసుకోవాలని, పంట నమోదు చేసుకున్న రైతులు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలకు అర్హులుగా పరిగణించడం జరుగుతుందని, అలాగే ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కలిగి ఉండాలని, ధాన్యము కొనుగోలుకు విశిష్ట గుర్తింపు సంఖ్య లింక్ చేయడం జరుగుతుందని, ఇంకా రైతులు ఎవరైనా విశిష్ట సంఖ్య చేసుకోక పోయినట్లయితే రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య స్థానిక గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకులను సంప్రదించి నమోదు చేసుకోవాలని కోరారు. ప్రస్తుతము ఎలినినో పరిస్థితులు ఉన్నందున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయధికారి తోపాటు గ్రామ వ్యవసాయ సహాయకులు ఉష, క్రాంతి కూటమి నాయకులు ధర్మారావు, లక్ష్మినారాయణ, పారిశెల్లి వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**పలాస, సెప్టెంబరు 15(వార్త):** ఎయిడ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, హెచ్‌ఐవీ-ఎయిడ్స్ నియంత్రణకు అవగాహనే ప్రధాన ఆయుధమని పలువురు వక్తలు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (అప్సక్స్) ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (దిశా) సహకారంతో పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం 'ఇంటెన్సిఫైడ్ ఐఈసీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎయిడ్స్ ఎయిడ్స్ భూతాన్ని తరిమికొట్టేందుకు, నివారణ ఒక్కటే మార్గమని చెప్పారు. విద్యార్థులకు హెచ్‌ఐవీ-ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కరపత్రాలను పంపిణీ చేసి, ప్రచార మాధ్యమాల ద్వారా ఎయిడ్స్ నియంత్రణకు సంబంధించిన సమాచారాన్ని వివరించారు. దిశా ట్రక్కర్స్ ప్రాజెక్టు మేనేజర్ ఎం. మాధవరావు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, హెచ్‌ఐవీ-ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. నరసింహమూర్తి, ఏజీఎంవో టి. సింహాచలం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మధురచరిత్రకారుడు కొండల మధుబాబు, తమ్మినేని వాసుదేవరావు, తమ్మినాన పాపారావు, అధ్యాపకులు, దిశా ట్రక్కర్స్ ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.

## కదళీ కుసుమ గణపతిని దర్శించుకున్న ఎమ్మెల్సీ రామారావు

**కవిటి, సెప్టెంబర్ 15(వార్త):** బొరివంక గ్రామంలో ఉద్దానం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినూత్న కదళీ కుసుమ గణపతిని ఎమ్మెల్సీ నర్తు రామారావు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఎమ్మెల్సీ నర్తు రామారావుతో పాటు ఎంపీపీ ప్రతినిధి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కడియాల ప్రకాష్ తదితరులకు ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ఉద్దానం యూత్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ.. ఉద్దానం యూత్ క్లబ్ సభ్యులు గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ, రసాయన పదార్థాలను వినియోగించకుండా ప్రకృతికి హాని కలగని విధంగా వినూత్న గణేష్ విగ్రహాలను రూపొందించడం అభినందనీయమన్నారు.ప్రతి ఏడాది విభిన్న ఆలోచనలతో పర్యావరణహిత విగ్రహాలను ఏర్పాటు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న క్లబ్ సభ్యుల కృషి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ ఏడాది ఉద్దానం ప్రాంతంలోని ప్రజలు తమ పెరటి తోటల్లో పెంచుకునే అరటి మొక్కలను వినియోగించి కదళీ కుసుమ గణపతిని రూపొందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు.అరటి మొక్కలను ఉపయోగించి అద్భుతమైన గణేష్ విగ్రహాన్ని రూపొందించిన శిల్పి తిరుపతిని ఎమ్మెల్సీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉద్దానం యూత్ క్లబ్ సభ్యులు, పూజా కమిటీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.



## పర్యావరణహిత గణనాథుడు

**-మట్టి, అరటిపువ్వు రెక్కలతో గణేశుడి ప్రతిమ తయారీ**

**-ఆదర్శంగా శ్రీ సత్య సాయి విద్యావిహార్ విద్యార్థులు**



**పలాస, సెప్టెంబరు 15 (వార్త):** పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ శ్రీ సత్యసాయి విద్యావిహార్ రామకృష్ణపురం విద్యార్థులు వినూత్నంగా పర్యావరణహిత గణేశుడి ప్రతిమను తయారు చేశారు. స్వచ్ఛమైన మట్టి, అరటిపువ్వు రెక్కలను వినియోగించి పూర్తిస్థాయిలో ఎకో ఫ్రెండ్లీగా ప్రతిమను రూపొందించడం విశేషం. వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన తొలిపూజ కార్యక్రమంలో ప్రతిమకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి విద్యావిహార్‌లో నిర్వహించే ఆధ్యాత్మిక, విద్యా, సేవా కార్యక్రమాలను ఆదర్శంగా నిలిచేలా నిర్వహిస్తున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. పర్యావరణహిత గణేశుడి ప్రతిమను రూపొందించిన సిబ్బంది, విద్యార్థులను ఆయన అభినందించారు. విఘ్నాలు తొలగి సర్వకాల సర్వావస్థల్లో శుభం కలగాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ తాలాసు శ్రీనివాస్, సేవాదళ్ పొట్నూరు కొండలరావు, ప్రిన్సిపాల్ ప్రీతి చౌదరి, ఉపాధ్యాయులు అనుదీప్, సూర్యతేజ, వార్డెన్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే,



**పలాస, సెప్టెంబరు 15 (వార్త):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పలాస -కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఎమ్మెల్యే గౌతు శిరీష సోమవారం సందర్శించారు. ఆమె భర్త, నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్నచౌదరితో కలిసి లక్కీ షాపింగ్ మాల్, ఎండీఓ కార్యాలయ రోడ్డు, పలాస హరిజనవీధిలోని వినాయక మండపాలను సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు ప్రసాదించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు. మండపాల వద్ద భక్తులు, ఉత్సవ నిర్వాహకులతో ఆమె ఆప్యాయంగా మమేకమై ఉత్సవాల నిర్వహణపై ఆరా తీశారు. వినాయక చవితిని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని గౌతు శిరీష ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

## వీరాంజనేయ రూపంలో గణనాథుడు

**-కంచర వీధిలో 20 అడుగుల మట్టి విగ్రహం**

**-భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్న వైనం**

**పలాస, సెప్టెంబరు 15 (వార్త):** పలాస కంచరవీధిలో బాల గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 20 అడుగుల భారీ గణనాథుని విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. వీరాంజనేయ స్వామి రూపంలో గణనాథుని విగ్రహాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దడం ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ విగ్రహాన్ని పూర్తిగా మట్టితో తయారు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. విగ్రహం రూపకల్పన, తయారీకి సుమారు రెండు నెలల సమయం పట్టిందన్నారు. నేటి నుంచి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# కొలువుదీరిన గణపయ్య

## పలాసలో ఘనంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు -

## -వీధివీధినా గణనాథులు..

## -భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు





గణపయ్య మాస్కులతో చిన్నారుల స్కేటింగ్.. ఆకట్టుకున్న వినూత్న ప్రదర్శన

**పలాస, సెప్టెంబరు 15 (వార్త):** విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి నవరాత్రి మహోత్సవాలు పలాస--కాశీబుగ్గలో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయక చవితిని పురస్కరించుకుని పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో బొజ్జ గణపయ్యలు కొలువుదీరారు. ప్రత్యేక అలంకరణలతో ముస్తాబైన మండపాలు భక్తులతో సందడిగా మారాయి.

పలాసలోని పురుషోత్తపురం, ఉదయపురం, లేబర్ కాలనీ, ఉలాసపేట, కాపువీధి, పెద్దవీధి, రెడ్డికివీధి తదితర ప్రాంతాల్లో గణనాథులను ప్రతిష్ఠించారు. కాశీబుగ్గలోని శివాలయం వీధి, బ్రాహ్మణవీధి, గాయత్రీనగర్, లలితానగర్, న్యూకాలనీ, రైల్వే కాలనీ, సాయినగర్ తదితర ప్రాంతాల్లోనూ ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలు, పుష్పాలతో మండపాలను అందంగా అలంకరించారు.



### ప్రత్యేక పూజలు.. ప్రసాద వితరణ

ఉదయం నుంచే మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో మండపాలకు చేరుకుని గణనాథుడిని దర్శించుకున్నారు. నిర్వాహకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా భక్తులు కొబ్బరికాయలు, పుష్పాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పలు మండపాల వద్ద భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

### మాస్కులతో చిన్నారుల స్కేటింగ్..!

పలాస కేటీ రోడ్డులో చిన్నారులు గణనాథుడి మాస్కులు ధరించి స్కేటింగ్ చేస్తూ సందడి చేశారు. గణపయ్య రూపాలతో చిన్నారులు చేసిన ఈ వినూత్న ప్రదర్శన స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. రోడ్డుపై స్కేటింగ్ చేస్తూ సాగిన చిన్నారులను చూసేందుకు ప్రజలు ఆసక్తిగా నిలిచారు. చిన్నారుల ఉత్సాహం, భక్తి కలగలిసిన ఈ కార్యక్రమం ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### భక్తి.. సంస్కృతి.. సేవకు వేదికగా..

నవరాత్రి ఉత్సవాలను కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం చేయకుండా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా మలిచేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. పిల్లలు, యువత భాగస్వామ్యంతో సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానాలు, ప్రసాద వితరణ వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు పలుచోట్ల సన్నాహాలు చేస్తున్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను వినియోగించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని నిర్వాహకులు ప్రజలకు సూచిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతున్నారు. మొత్తంగా పలాస--కాశీబుగ్గలో ఎటుచూసినా గణపయ్య నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. రానున్న రోజుల్లో మండపాల వద్ద నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవ సందడి మరింత పెరగనుంది.

## సిక్కోలు ఉద్దానం సేవాసమితి ఆర్థిక సహకారం



**మందస, సెప్టెంబరు 15(వార్త):** కొత్తపల్లి గ్రామానికి చెందిన శివాలయం పూజారి రవీంద్ర పాణిగ్రహీ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆయన ట్రీట్మెంట్ కోసం రూ.లక్షల్లో ఖర్చు అవుతుందని డాక్టర్స్ చెప్పడంతో ఆర్థిక స్తోమత లేని పూజారి కుటుంబం దాతలు సహాయం కోరారు. విషయం తెలుసుకున్న సిక్కోలు ఉద్దానం సేవా సమితి ప్రతినిథులు వెంటనే స్పందించి రూ.10,000(పదివేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని పూజారి రవీంద్రపాణిగ్రాహి ఇంటికి వెళ్లి అందించారు. సిక్కోలు ఉద్దానం సేవాసమితి ఆధ్వర్యంలో ఇటువంటి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. సేవా సంస్థలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పూజారిని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు రంజిత్, విశ్వనాథ్, చైతన్య, ప్రవీణ్, నవీన్, ప్రభాకర్ పట్నాయక్, స్థానిక ఉపాధ్యాయులు జి.భీమారావు, అశోక్ పాణిగ్రహీ, టి.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురం నుంచి న్యూ జనరేషన్ ఎడ్యుకేషన్‌కు శ్రీకారం




**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 15 (వార్త):** మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతో పాటు, వారిని భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఇచ్ఛాపురం నుంచి రైజ్ గ్లోబల్ క్యాంపస్ కి శ్రీకారం చుట్టారు. శాంకరి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న రైజ్ గ్లోబల్ క్యాంపస్ లోగోను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రైవేట్ విద్యాసంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాల పరిజ్ఞానం మాత్రమే కాకుండా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వివిధ నైపుణ్యాలను అందించాల్సిన అవసరం ఉందన్నారు.పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లా వంటి ప్రాంతాల్లో విద్యా రంగంలో కొత్త ఆలోచనలతో ప్రవీణ్ పుల్లట ముందుకు రావడం సంతోషకరమన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి, వారికి సరైన దిశానిర్దేశం చేయడం ద్వారా భవిష్యత్‌లో మంచి నాయకులను తయారు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో రైజ్ సంస్థల అధినేత, శాంకరి ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డా. ప్రవీణ్ పుల్లట తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకుంటున్న ఉప్పాడ వీధి వినాయకుడు



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 15 (వార్త):**వినాయక నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా ఇచ్ఛాపురం లో వాడవాడల వినాయక మండపాలు ఆకట్టుకుంటున్నాయి. ఈ ఏడాది పోటా పోటీగవినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఉప్పాడ వీధి లో ఏర్పాటు చేసిన కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి అవతారం లో వినాయకుడు ఆకట్టుకుంటున్నారు. ప్రజలు పెద్ద ఎత్తున దర్శనం చేసుకొని పూజలు నిర్వహిస్తున్నారు.



# బాలల భక్తి... గణేషునిపై ఆసక్తి

## -ఘనంగా ఉత్సవం నిర్వహిస్తున్న వైనం

## -చిన్న పల్లి వీధిలో

## కొలువైన మట్టి గణపయ్య

**సోంపేట, సెప్టెంబరు 15 (వార్త):** సోంపేటలోని చిన్న పల్లి వీధిలో గణేష్ ఉత్సవానికి ఓ ప్రత్యేకత ఉంది. ఇక్కడ ఉత్సవ కమిటీ కేవలం 12 ఏళ్ల లోపు వయసున్న విద్యార్థులే కావడం విశేషం.

ఇక్కడ గతంలో గణేష్ పూజలు ఘనంగా జరిగేవి. ఈసారి మాత్రం యువకులు వలస పోవడంతో పండగ బోసిపోయే పరిస్థితిలో చిన్న పిల్లలు బయలుదేరి కమిటీ గా ఏర్పడి వీధిలో ఇంటింటికి వెళ్లి సహాయం అర్థించారు. అందరి సహకారం తో మట్టి గణపయ్య ను తయారు చేయించి చక్కని అలంకరణ తో పూజలు నిర్వహిస్తున్నారు. డీజే సౌండింగ్ లకు చెక్ పెట్టారు. చక్కని భక్తి పాటలతో ఉత్సవం జరుపుతూ అందరికి ఆదర్శంగా నిలిచారు.

## పోలీసు సిబ్బందికి ఘన సన్మానం



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 15 (వార్త):** జేసీఐ ఇచ్ఛాపురం ఆధ్వర్యంలో నిర్వహించిన 777 జేసీఐ వీక్ ఏడో రోజు హీరోస్ సైలెంట్ స్టార్స్ డే సందర్భంగా ఇచ్ఛాపురం టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధి నిర్వహణలో విశిష్ట సేవలందిస్తున్న పడాల రంజిత్, బొడ్డ అనూష, బగ్గు రవి కుమార్ (సర్కిల్), కైలా అనిల్, మేరుగు అప్పారావు, ఎం.డి. భషీర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రవణ్ సెక్రటరీ సంతోష్ సాహు, షణ్ముఖ్ తంగుడు, కాళ్ల జైదేవ్, ఆసి ధర్మరాజ్ రెడ్డి, కొంచాడ మల్లేష్, వై. నరేష్ తో పాటు జేసీఐ ఇచ్ఛాపురం సభ్యులు పాల్గొన్నారు. 777 జేసీఐ వీక్‌లో భాగంగా జేసీఐ ఇచ్ఛాపురం 10 మంది యువ సభ్యులతో నూతన లోకల్ ఆర్గనైజేషన్ “జేసీఐ సోంపేట”ను ఏర్పాటు చేసి చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. ఈ ఘన విజయంతో ఏడు రోజుల పాటు నిర్వహించిన 777 జేసీఐ వీక్ కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి.

## గుడియా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 15 (వార్త):** స్థానిక చిదంబరేశ్వర ఆలయం లో గల వినాయక మందిరం లో పట్టణ గుడియా సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా వి కే పేట బ్రాంచ్ ఛీఫ్ మేనేజర్ నీలకంఠ సాహు ను సన్మానించారు.



## ఏనేటి కొండలను ఎస్టీలుగా గుర్తించవద్దు



**మందస, సెప్టెంబరు 15(వార్త):** అసెంబ్లీ సమావేశాల్లో ఎంఎల్ఏ బగ్గు రమణమూర్తి ఏనేటి కొండలను ఎస్టీ జాబితాలో కల్పించాలని ప్రస్తావించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు పలాస నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సవర నందు అన్నారు. మందసలో వారు విలేకరులతో మాట్లాడుతూ మైదాన ప్రాంత ఏనేటి కొండలను ఎస్టీ జాబితాలో కల్పించాలని ప్రతిపాదించిన మంత్రి అచ్చంనాయుడు వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇప్పటికే నిజమైన గిరిజనులు పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు అందక ఉద్యోగాలు ఉపాధి కల్పనలు మౌలిక సదుపాయాలు కల్పనలో కూడా వెనకబడి ఉన్నారన్నారు. ఏనేటి కొండలు ఎస్టీ జాబితాలో కల్పిస్తే సమస్య మరింత తీవ్రతరం అవుతుందన్నారు. కార్యక్రమంలో పలాస మండల వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి సవర లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ సవర సోమేస్, మాజీ సర్పంచ్ సవర రోజాఢిల్లీ, నీలకంఠం పాల్గొన్నారు.

## నేడు మందస మండల సమావేశం



**మందస, సెప్టెంబరు 15(వార్త):** మందస మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 16న నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ వై.వెంకటరమణ తెలిపారు. మందస మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం బుధవారం అనగా 16న తేదీన ఉదయం 10 గంటలకు జరుగుతుందన్నారు. ఆహ్వానితులు తప్పక హాజరుకావాలని కోరారు.

## సమాజంలో మానవతా విలువలపై

## 2న ఉపన్యాస పోటీ



**మందస, సెప్టెంబరు 15(వార్త):** ప్రజ విజ్ఞాన వేదిక, ప్రజవిజ్ఞాన సాహితీ కళావేదిక సంయుక్తంగా గాంధీ జయంతి సందర్భంగా త మందస మండలంలోని హరిపురంలో సమాజంలో మానవతా విలువలు.. దానిపై మీ పరిశీలన అనే అంశంపై ఉపన్యాసాల పోటీ నిర్వహించబడుతుందని ప్రజవిజ్ఞాన వేదిక, ప్రజవిజ్ఞాన సాహితీ కళావేదిక ప్రతినిథులు తెలిపారు. ఉత్సాహం కలిగిన విద్యార్థిని, విద్యార్థులు, యువతీ, యువకులు, వయోపరిమితి సంబంధం లేకుండా ఎవరైనా పాల్గొన వచ్చునన్నారు. ఉపన్యాసంలో పాల్గొన్న మంచి వక్తలకు న్యాయ నిర్ణేతలు తీర్పు అనుసరించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, దుశ్శాలువాతో సత్కారం, మెమెంటో ఇవ్వబడుతుందన్నరు. సమావేశంలో పాల్గొన్నవారు ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ మార్పు జగన్మోహనరావు, సభ్యులు సవర సోమలయ్య, మామిడి కోదండరావు, నల్ల హడ్డి మాస్టర్, పులారి దుర్యోధన, కొర్నాన ఉమాపతి, గొలుసు మురళీకృష్ణ, దేవాడ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## 29న ఎస్ఎంసీ ఎన్నికలు



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 15 (వార్త):** పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ఈ నెల 29 న నిర్వహిస్తున్నట్లు ఎంఈవో విశ్వనాథం చెప్పారు ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేశారు. 18న ఓటర్ల జాబితా 25న తుది జాబితా వెలువడుతుందని చెప్పారు.

## నేడు మందసలో టీడీపీ ప్రత్యేక సమావేశం



**మందస, సెప్టెంబరు 15(వార్త):** మందస మండల తెలుగుదేశం పార్టీ సమావేశం ఈ నెల 16న మందసలో జరుగుతుందని అధ్యక్షుడు బావన దుర్యోధన చెప్పారు. 16వ తేదీన(బుధవారం) సాయంత్రం 4గంటలకు మందస తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మండల స్థాయి ప్రతీ రెండవ బుధవారం పెట్టాల్సిన మండలస్థాయి సమావేశం నిర్వహించబడుతుందన్నారు. కార్యక్రమానికి మండల సీనియర్ నాయకులు, క్లస్టర్, యూనిట్,బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, మండల, నియోజకవర్గ, జిల్లా మరియు రాష్ట్ర కమిటీల్లో ఉన్న నాయకులు, పాత్రికేయ సోదరులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## రోగికి ఆర్థికసాయం



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 15 (వార్త):** తేలుకుంచి గ్రామానికి చెందిన పాండవ కృష్ణ అనారోగ్యం తో బాధపడు తున్నారు. యువ భారత్ సేవా ఫౌండేషన్, 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# 100 రోజుల హామీ ఏమైంది?

**-825 రోజులైనా అమలుకాని హామీ.. 2,058 రోజులుగా కొనసాగుతున్న నిరీక్షణ**

**-మువ్వల నగేష్ కుటుంబానికి న్యాయం చేయాలి**

**- ప్రముఖ న్యాయవాది, పలాస జిల్లా సాధన కమిటీ కన్వీనర్ శ్రీధర్(బాబా)**

**పలాస, సెప్టెంబరు 15(వార్త):** వంద రోజుల్లో న్యాయం చేస్తాం" అని ఇచ్చిన హామీ ఏమైందని పలాస జిల్లా సాధన కమిటీ కన్వీనర్, ప్రముఖ న్యాయవాది దువ్వాడ శ్రీధర్‌బాబా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శివానీ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్న 18 ఏళ్ల మత్స్యకార విద్యార్థి మువ్వల నగేష్ అనుమానాస్పద మృతి చెంది 2,058 రోజులు గడిచినా అతడి కుటుంబానికి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 825 రోజులు దాటినా, 2024లో యువగళం పాదయాత్ర సందర్భంగా బాధిత కుటుంబానికి ఇచ్చిన '100 రోజుల్లో న్యాయం' హామీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఈ మేరకు మంగళవారం పలాసలోని తన నివాసం వద్ద పోస్టర్‌ను విడుదల చేశారు. ఆరు సంవత్సరాలుగా ప్రశ్నగానే మిగిలిపోయిందని, 2021 జనవరి 26న నగేష్ కళాశాలలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని శ్రీధర్‌బాబా తెలిపారు. ఉన్నత చదువులు చదివించి ప్రయోజకుడిని చేయాలన్న ఆశతో కళాశాలకు పంపిన కుమారుడు విగతజీవిగా ఇంటికి చేరడంతో తల్లిదండ్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారని చెప్పారు. ఘటనపై వాస్తవాలు తెలుసుకునేందుకు కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్ నుంచి కలెక్టరేట్ వరకు, ప్రజాప్రతినిధులు, అధికారుల వద్దకు ఎన్నోసార్లు తిరిగినా ఫలితం లేకపోయిందన్నారు.

హామీ ఇచ్చి.. కాలం గడిపేశారని, 2024లో యువగళం పాదయాత్ర సందర్భంగా బాధిత కుటుంబం నారా లోకేష్‌ను కలిసి తమ సమస్యను వివరించిందని శ్రీధర్‌బాబా తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో నగేష్ కుటుంబానికి న్యాయం చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీకి బదులుగా రోజులు, నెలలు, సంవత్సరాలు గడిచిపోతున్నాయని విమర్శించారు.

"100 రోజుల్లో న్యాయం చేస్తామని చెప్పారు. నమ్మి ఓటు వేశాం. 825 రోజులు గడిచినా న్యాయం కనిపించడం లేదు" అంటూ బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తోందని తెలిపారు.

పాత కేసును పునఃపరిశీలించాలని, నగేష్ మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరగాలని శ్రీధర్‌బాబా డిమాండ్ చేశారు. కేసుకు సంబంధించిన పాత రికార్డులు, దర్యాప్తు వివరాలను మరోసారి పరిశీలించి, అవసరమైతే స్వతంత్ర దర్యాప్తు చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు. బాధ్యులు ఎవరైనా ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఇది కేవలం ఒక కుటుంబ సమస్య కాదని, పలాస మత్స్యకార సమాజం ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని చెప్పారు. న్యాయం కోసం ఏళ్ల తరబడి తిరుగుతున్న కుటుంబానికి ఆర్థిక, మానసిక భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

హామీకి కాలపరిమితి ఉండదా?అని, "ఫైళ్లలో న్యాయం ఉందంటున్నారు.. కుటుంబానికి మాత్రం కన్నీళ్లే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాగితాలపై హామీ ఉందని,.. బాధితులకు భరోసా లేదు" అని శ్రీధర్‌బాబా అన్నారు. 100 రోజుల హామీ 1,000 రోజులకు మారే పరిస్థితి రాకముందే ప్రభుత్వం స్పందించాలని కోరారు. న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, మువ్వల నగేష్ కుటుంబానికి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని



ఆయన డిమాండ్ చేశారు. పాత కేసును పునఃపరిశీలించి సమగ్ర దర్యాప్తు జరిపి, వాస్తవాలను నిగ్గుతేల్చాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే మత్స్యకార సంఘాలు, యువజన సంఘాలు, న్యాయవాదులతో కలిసి ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. "100 రోజుల హామీ 1,000 రోజులకు మారకూడదు. మువ్వల నగేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు" అని దువ్వాడ శ్రీధర్‌బాబా స్పష్టం చేశారు.

## ప్రధాన రహదారిపై పారిశుధ్య లోపం

**-మురుగునీటి ప్రవాహంతో ఇబ్బందులు..**

**-చెత్త పేరుకుపోయి దుర్గంధం**

**-అధికారులు స్పందించి పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలి : వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గోపి**



**పలాస, సెప్టెంబరు 15(వార్త):** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని సూదికొండ నుంచి కాశీబుగ్గ ఎండీఓ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారిపై పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గోపి శిష్టు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే ఈ మార్గంలో మురుగునీరు రహదారిపై ప్రవహిస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రహదారి పక్కన, పలు ప్రాంతాల్లో చెత్త పేరుకుపోయి సకాలంలో తొలగించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోందని తెలిపారు. మురుగునీరు నిల్వ ఉండటం, చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెంది ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విషజ్వరాలు, డయేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాన రహదారిపై పారిశుధ్య పరిస్థితిని అధికారులు పరిశీలించి, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనివైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గోపి శిష్టు కోరుతున్నారు. పారిశుధ్య సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించేలా పర్యవేక్షణ పెంచాలని, రహదారిపై పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ప్రజారోగ్యానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గోపి శిష్టు కోరారు.

## పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలకు నోటిఫికేషన్



**నరసన్నపేట, సెప్టెంబరు 15 (వార్త):** విద్యాశాఖ ఆదేశాల మేరకు నరసన్నపేట మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎంఈవో ఉప్పాడ శాంతారావు తెలిపారు. మంగళవారం నరసన్నపేట ఎంఆర్సీ కార్యాలయంలో ఎన్నికలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఎస్ఎంసీ ఎన్నికలకు సంబంధించి మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎంఈవో తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈ నెల 18వ తేదీన ఓటరు జాబితాను విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 25వ తేదీన స్వీకరించనున్నట్లు తెలిపారు. అదే రోజున అభ్యంతరాలను పరిశీలించి తుది ఓటరు జాబితాను ఖరారు చేస్తామని వివరించారు. అనంతరం ఈ నెల 29వ తేదీన ఆయా పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎంఈవో ఉప్పాడ శాంతారావు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియను విద్యాశాఖ నిబంధనలకు అనుగుణంగా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, సంబంధిత సభ్యులు ఎన్నికల షెడ్యూల్‌ను గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## 19న లోక కళ్యాణ్ మేళా

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 15 (వార్త) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి పీఎం స్వనిధిలో భాగంగా లోక కళ్యాణ్ మేళా కార్యక్రమం సెప్టెంబరు 19న ఉదయం 11గంటల నుండి మున్సిపల్ సమావేశ హాల్లో నిర్వహించబడ 0తుందని మున్సిపల్ కమీషనర్ ఎన్ రమేష్ మెప్మా మేనేజర్ బోర భాస్కరరావు లు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన పీఎం స్వనిధి లోక కళ్యాణ్ పథకం ద్వారా వీది విక్రయదారులు, చిన్న వ్యాపారాలు చేసుకొనే వారికి పీఎం స్వనిధి లబ్దిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ పథకం ద్వారా రూ15వేలు నుండి రూ50వేలు వరకు బ్యాంక్ ద్వారా ఋణాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడత మొదట వున్న రూ10వేలు నుండి రూ15వేలు, రెండవ విడతరూ20వేలు నుండి రూ25వేలు వరకు, మూడవ విడత రూ50వేలు వరకు పెంచటం జరుగుతుందని తెలిపారు.

## వంశధార కాలనీ పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ

**- వర్షాలతో పాఠశాల భవనం పరిస్థితిపై ఆరా**

**- నూతన భవన నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడి**

**- త్వరలో నిధులు మంజూరయ్యే అవకాశం**

**నరసన్నపేట, సెప్టెంబరు 15 (వార్త):** నరసన్నపేటలోని వంశధార కాలనీ వద్ద ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) పేడాడ దాలినాయుడు మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. పాఠశాలకు చేరుకున్న ఆయన ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో పాఠశాల భవనం పరిస్థితిని పరిశీలించి, ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా పాఠశాల భవనానికి ఏమైనా ఇబ్బందులు ఏర్పడ్డాయా, విద్యార్థుల భద్రతకు సంబంధించిన సమస్యలు ఉన్నాయా అనే అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. భవనం పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలకు నూతన భవనం నిర్మించాల్సిన అవసరాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంఈఓ తెలిపారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని, నిధులు అందిన వెంటనే నూతన భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. విద్యార్థులకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు శాఖ తరపున చర్యలు కొనసాగుతాయని తెలిపారు.



## విఘ్నాలు తొలగించి విజయాలు ప్రసాదించాలి

**- వినాయక మండపాల వద్ద భక్తులకు అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టాలి**

**- నిమజ్జన సమయంలో సంయమనం పాటించి పర్యావరణాన్ని పరిరక్షించాలి**



**జలుమూరు, సెప్టెంబరు 15 (వార్త):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా నరసన్నపేట నియోజకవర్గ ప్రజలకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు, శ్రీకాకుళం లోక్‌సభ నియోజకవర్గం 2024 కాంగ్రెస్ అభ్యర్థి నాయుడుగారి రాజశేఖర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుని జన్మదినాన్ని వినాయక చవితిగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నామని రాజశేఖర్ పేర్కొన్నారు. గణనాథుడు ప్రజల జీవితాల్లోని విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేకంగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంచాయతీ, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలని కోరారు. పండుగ సందర్భంగా ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. వినాయక నిమజ్జన కార్యక్రమంలో యువత సంయమనం పాటించాలని, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాజశేఖర్ సూచించారు. నిమజ్జనం అనంతరం జలవనరులు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇదిలా ఉండగా జలుమూరు మండల ప్రజలకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుంట కర్ణవీరుడు కూడా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబం ఆనందం, ఆరోగ్యం, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## శ్రీముఖలింగంలో అష్ట గణపతులకు ప్రత్యేక పూజలు



**జలుమూరు, సెప్టెంబరు 15 (వార్త):** శ్రీముఖలింగంలో కొలువై ఉన్న శ్రీముఖలింగేశ్వర స్వామివారి ఆలయంలో అష్ట గణపతులకు అర్చకులు సోమవారం ఉదయం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో గణపతులకు వివిధ రకాల పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఏడుకొండలు మాట్లాడుతూ అష్ట గణపతులకు తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. అష్ట గణపతులను దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందేందుకు భక్తులు ఆలయానికి తరలిరావచ్చని ఆయన తెలిపారు. ప్రత్యేక పూజల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది. పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని అష్ట గణపతులను దర్శించుకున్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే ప్రత్యేక పూజలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ అధికారులు కోరారు.

## 29న పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

**- సారవకోట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు**

**- ప్రధానోపాధ్యాయుల ద్వారా ఎన్నికల షెడ్యూల్ విడుదల**

**- ప్రాథమిక, జెడ్పీ, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలల్లో ఎన్నికలు**



**సారవకోట, సెప్టెంబరు 15 (వార్త):** సారవకోట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 29న పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎంఈవో రమణ తెలిపారు. ఎన్నికలకు సంబంధించి మంగళవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పాఠశాలల వారీగా అవసరమైన ఏర్పాట్లు చేపట్టనున్నట్లు ఎంఈవో తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రక్రియను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేసేందుకు ప్రధానోపాధ్యాయులు, సిబ్బందికి సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. పాఠశాల నిర్వహణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యాన్ని పెంపొందించేలా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని ప్రాథమిక, జిల్లా పరిషత్, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు జరుగుతాయని ఎంఈవో వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించిన నిబంధనలు, షెడ్యూల్‌ను అనుసరించి ప్రక్రియను పూర్తి చేయాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా విద్యాశాఖ తరపున అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓ ఆకస్మిక తనిఖీ



**జలుమూరు, సెప్టెంబరు 15 (వార్త):** హరికృష్ణంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంఈఓ బమ్మిడి మాధవరావు ఆకస్మికంగా సందర్శించి విద్యా బోధన, విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించారు. పాఠశాలకు చేరుకున్న ఎంఈఓ ముందుగా విద్యార్థుల నోట్‌బుక్స్, అసైన్మెంట్లను పరిశీలించారు. విద్యార్థులు పాఠ్యాంశాలను ఏ మేరకు అర్థం చేసుకుంటున్నారు, నిత్య విద్యా కార్యక్రమాల్లో వారి పనితీరు ఎలా ఉందనే అంశాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయుడు బాబురావుకు పలు సూచనలు అందజేశారు. విద్యార్థుల్లో క్రమబద్ధమైన అభ్యసన అలవాట్లు పెంపొందించేందుకు ప్రతిరోజూ తప్పనిసరిగా హోంవర్క్ ఇవ్వాలని ఎంఈఓ సూచించారు. ఇచ్చిన హోంవర్క్‌ను ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా పరిశీలించి, విద్యార్థుల లోపాలను గుర్తించి అవసరమైన సూచనలు చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడిన ఎంఈఓ వారి సామర్థ్యాలను, పాఠ్యాంశాలపై అవగాహనను ప్రశ్నల ద్వారా తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాలలో విద్యా బోధనతో పాటు విద్యార్థుల అభ్యసన పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

## బ్రహ్మోత్సవాల్లో గొల్లలవలస శ్రీరామ భజన బృందానికి అవకాశం

**- తిరుమల బ్రహ్మోత్సవాల్లో భజన నిర్వహణకు అవకాశం**

**- ప్రతి ఏడాది తమ బృందాన్ని గుర్తించడం పట్ల సభ్యుల ఆనందం**

**- తిరుపతికి బయలుదేరిన శ్రీరామ భజన బృందం**

**పోలాకి, సెప్టెంబరు 15 (వార్త):** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా పోలాకి మండలం గొల్లలవలసకు చెందిన శ్రీరామ భజన బృందానికి భజన కార్యక్రమం నిర్వహించే అవకాశం లభించింది. దీంతో బృంద సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో తమ బృందాన్ని గుర్తించి భజన కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించడం సంతోషంగా ఉందని బృంద సభ్యుడు రాజు తెలిపారు. భక్తి కార్యక్రమాల్లో పాల్గొంటూ సంప్రదాయ భజనలను ప్రదర్శించడం తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ అవకాశం తమ బృందానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువస్తుందని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల సమక్షంలో భజన నిర్వహించేందుకు బృంద సభ్యులంతా సిద్ధమయ్యారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు శ్రీరామ భజన బృందం సభ్యులు తిరుపతికి బయలుదేరి వెళ్తున్నట్లు రాజు పేర్కొన్నారు.



## రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్‌లో రోహితకు తృతీయ స్థానం

**- అండర్-16 విభాగంలో ప్రతిభ చాటిన విద్యార్థిని**

**- అభినందించిన మోడల్ పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు**

**జలుమూరు, సెప్టెంబరు 15 (వార్త):** కరవంజ మోడల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ముద్దాడ రోహిత బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం సాధించింది. ఇటీవల ప్రకాశం జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో అండర్--16 విభాగంలో రోహిత పాల్గొని ఈ ఘనత సాధించినట్లు పాఠశాల వర్గాలు తెలిపాయి. పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనగా, రోహిత తన ప్రతిభను ప్రదర్శించి మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. క్రీడలతో పాటు చదువులోనూ విద్యార్థులు ముందుకు సాగాలని, ఇటువంటి విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ రఘుపాత్రుని శివకుమార్, వైస్ ప్రిన్సిపల్ వాసుదేవరావు రోహితను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాఠశాలకు గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని పేర్కొంటూ ఆమెను ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు కూడా రోహితకు అభినందనలు తెలిపారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546